



# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)







Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 05 సంచిక : 76 | శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


## పార్లమెంట్‌లో హై వోల్టేజ్ పాలిటిక్స్

### మమతా పార్టీ తీరుపై రాహుల్ తీవ్ర అభ్యంతరం




**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి కీలకమైన బిల్లులను పార్లమెంట్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే గురువారం పార్లమెంట్ సమావేశం నేపథ్యంలో బుధవారం ఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమి కీలక సమావేశం నిర్వహించింది. ఆ కూటమిలోని పార్టీలు ఈ మీటింగ్‌కు అటెండ్ అయి సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ విజ్ఞప్తిపై ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు టాక్ వినిపిస్తోంది.

ఇది ఆమోదయోగ్యం కాదు: ఇండియా కూటమి భేటీలో టీఎంసీ కీలక విజ్ఞప్తిని కూటమి పార్టీ నేతల ముందు ఉంచినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పశ్చిమబెంగాల్ శాసనసభకు ఎన్నికలు జరగబోతున్నందునా అక్కడ ప్రచారం కీలక దశలో ఉంది.

## నీకు ఎంత ధైర్యం..?

## తేజస్వి సూర్యపై కవిత నిప్పులు




**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో సభ ముందుకు కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులను తీసుకొస్తుంది. ఈ బిల్లులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెంచే ప్రక్రియలో తెలంగాణ రాజకీయ ప్రాతినిధ్యం తగ్గితే సహించేది లేదని, తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారని ఆమె హెచ్చరించారు.ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ ప్రాతినిధ్యం 3.13 శాతంగా ఉందని, ఇది అత్యంత కనిష్ట స్థాయి అని కవిత పేర్కొన్నారు. "పునర్విభజన తర్వాత కూడా పార్లమెంట్‌లో తెలంగాణకు కనీసం 3.13 శాతం ప్రాతినిధ్యం ఉండాలి.

# తెలంగాణ కుల గణన రిపోర్ట్

## 46.25 శాతంతో అగ్రస్థానంలో బీసీలు


- ✓ పారదర్శకంగా నిర్వహించిన సామాజిక సర్వే
- ✓ 97.10% కుటుంబాల వద్ద సమాచారం సేకరణ
- ✓ కోటి మందికి పైగా కుటుంబాల కవరేజ్
- ✓ బీసీలు అత్యధిక జనాభా వర్గంగా గుర్తింపు
- ✓ ఎస్సీ, ఎస్టీ, ఓసీ వర్గాల శాతం వివరాలు
- ✓ కులం లేదు' అన్న 4% ప్రజలు
- ✓ మాదిగ వర్గం జనాభాలో ముందంజ

**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా అత్యంత పారదర్శకమైన పద్ధతుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. సామాజిక న్యాయం, సమానత్వం సాధించడంలో ఈ నివేదిక ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

97.10 శాతం సర్వే పూర్తి..

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం కోటి 12 లక్షల 36 వేల 849 కుటుంబాలను సందర్శించి, అంటే దాదాపు 97.10 శాతం సర్వేను పూర్తి చేయడం గమనార్హం. సుమారు ఒక లక్షా మూడు వేల మంది ప్రభుత్వ సిబ్బందిని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేసి, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి 'సెల్ఫ్ డిక్లరేషన్' పద్ధతిలో సమాచారాన్ని సేకరించారు.


మిగతాది 2 లో


## పాకిస్థాన్‌ను చేసినట్లు చేశారు

### ఏపీ విభజనపై ఎంపీ తేజస్వీ సూర్య ఫైర్




**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ల బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఆంధ్రప్రదేశ్ విభజన అంశాన్ని ప్రస్తావిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు.. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏపీని విడదీసిన తీరు అత్యంత దారుణంగా ఉందని, గతంలో దేశం నుంచి పాకిస్థాన్‌ను ఏ విధంగానైతే అశాస్త్రీయంగా విడదీశారో, ఏపీ పునర్వ్యవస్థీకరణ ను కూడా అదే రీతిలో చేపట్టారని ఆయన మండిపడ్డారు.

## పోలీసులను ఆశ్రయించిన వల్లభనేని వంశీ




**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అరెస్ట్ అయిన తర్వాత గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీ చాలా కాలంగా రాజకీయాలకు, మీడియాకు దూరంగా ఉంటున్న వల్లభనేని వంశీ మోహన్ తాజాగా పోలీసు గడప తొక్కారు. తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దేశంలో మరో ఉగ్ర కుట్ర భగ్నం




**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** దేశంలో దాయాది పాకిస్థాన్ పన్నిన భారీ ఉగ్ర కుట్రను పంజాబ్ పోలీసులు భగ్నం చేశారు. అమృత్‌సర్, మొహాలీ ప్రాంతాల్లో స్టేట్ స్పెషల్ ఆపరేషన్స్ సెల్ నిర్వహించిన మెరుపు దాడుల్లో ఒక అనుమానిత ఉగ్రవాదిని అరెస్ట్ చేశారు. అయితే, పంజాబ్ సరిహద్దుల గుండా అక్రమంగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో అధికారులు తనిఖీలు చేపట్టారు

## మహారాష్ట్రలో ఇక కొత్త రూల్

### మరాఠీ రాకపోతే ఏకంగా లైసెన్స్ రద్దు




**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆటోరిక్షా, టాక్సీ డ్రైవర్లకు షాకిచ్చేలా మహారాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలంటే ఇకపై మరాఠీ భాష తప్పనిసరి అని రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ప్రకటించారు.

## మహిళా బిల్లులో 'డీలిమిటేషన్' ట్విస్ట్

### 850 సీట్లు.. 272 మంది మహిళా ఎంపీలు!

**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 'నారీ శక్తి వందన్ అధినియం' పేరుతో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చబోతోంది. అయితే, ఈ బిల్లు చట్టంగా మారడం ఒక ఎత్తయితే, దాని అమలుకు ముడిపడి ఉన్న సాంకేతిక, రాజకీయ అంశాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

మారనున్న పార్లమెంట్ స్వరూపం

ఈ బిల్లు అమలులోకి వస్తే భారత పార్లమెంటు స్వరూపం పూర్తిగా మారనుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత లోక్‌సభ స్థానాల సంఖ్య ప్రస్తుతమున్న 543 నుంచి ఏకంగా 850కి పెరిగే అవకాశం ఉంది. ఇందులో మూడో వంతు అంటే సుమారు 272 సీట్లు మహిళలకు రిజర్వ్ చేయబడతాయి. దీంతో చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం మునుపెన్నడూ లేని విధంగా పెరగనుంది. బిల్లును సూత్రప్రాయంగా సమర్థిస్తున్నప్పటికీ, దీనిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.



# దేశంలో మరో ఉగ్ర కుట్ర భగ్నం

## ఒకరు అరెస్ట్, 4 హ్యాండ్ గ్రనేడ్లు స్వాధీనం

**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** దేశంలో దాయాది పాకిస్థాన్ పన్నిన భారీ ఉగ్ర కుట్రను పంజాబ్ పోలీసులు భగ్నం చేశారు. అమృత్‌సర్, మొహాలీ ప్రాంతాల్లో స్టేట్ స్పెషల్ ఆపరేషన్స్ సెల్ నిర్వహించిన మెరుపు దాడుల్లో ఒక అనుమానిత ఉగ్రవాదిని అరెస్ట్ చేశారు. అయితే, పంజాబ్ సరిహద్దుల గుండా అక్రమంగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అమృత్‌సర్‌కు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిందితుడి నుంచి 4 అత్యాధునిక హ్యాండ్ గ్రనేడ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా, రద్దీగా ఉండే ప్రాంతాల్లో లేదా ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేసేందుకు వీటిని సిద్ధం చేసినట్లుగా అనుమానిస్తున్నారు. ప్రాథమిక విచారణలో భాగంగా నిందితుడికి పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లుగా తేలింది. పాక్ నుంచి డ్రోన్ల ద్వారా ఈ ఆయుధాలు సరఫరా అయినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. అనుమానిత ఉగ్రవాది అరెస్టు నేపథ్యంలో పంజాబ్ రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. నిందితుడి నెట్‌వర్క్‌లో ఇంకా ఎంతమంది ఉన్నారు.. వారు ఎక్కడెక్కడ దాడులకు ప్లాన్ చేశారు అన్న కోణంలో విచారిస్తున్నారు.

## నీకు ఎంత ధైర్యం..?.. తేజస్వి సూర్యపై కవిత నిప్పులు

**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో సభ ముందుకు కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులను తీసుకొస్తుంది. ఈ బిల్లులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెంచే ప్రక్రియలో తెలంగాణ రాజకీయ ప్రాతినిధ్యం తగ్గితే సహించేది లేదని, తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారని ఆమె హెచ్చరించారు.

ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ ప్రాతినిధ్యం 3.13 శాతంగా ఉందని, ఇది అత్యంత కనిష్ట స్థాయి అని కవిత పేర్కొన్నారు. "పునర్విభజన తర్వాత కూడా పార్లమెంట్‌లో తెలంగాణకు కనీసం 3.13 శాతం ప్రాతినిధ్యం ఉండాలి. దీనిని మా రాష్ట్రానికి బేస్‌లైన్ (కనిష్ట స్థాయి) గా పరిగణించాలి. అంతకంటే ఒక్క శాతం తగ్గినా తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లే" అని ఆమె స్పష్టం చేశారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న 50 శాతం సీట్ల పెరుగుదల పైకి సానుకూలంగా కనిపిస్తున్నా, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు వచ్చే సీట్ల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని, ఇది ప్రాంతీయ అసమానతలకు దారితీస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంపై కవిత తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో కాకుండా, ఓబీసీ రిజర్వేషన్ల బిల్లుతో ముడిపెట్టాలి. 33 శాతం రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు తగిన వాటా (కోటాలో కోటా) కల్పిస్తేనే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుంది" అని డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణ, అభివృద్ధిలో ముందంజలో ఉన్న దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం ప్రజాస్వామ్య విరుద్ధమని, దీనిపై పార్లమెంట్ నుంచి వీధుల వరకు పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు.

# మహారాష్ట్రలో ఇక కొత్త రూల్

## మరాఠీ రాకపోతే ఏకంగా లైసెన్స్ రద్దు

**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆటోరిక్షా, టాక్సీ డ్రైవర్లకు షాకిచ్చేలా మహారాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలంటే ఇకపై మరాఠీ భాష తప్పనిసరి అని రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ప్రకటించారు. మే 1 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది. రాష్ట్రంలోని 59 ప్రాంతీయ రవాణా కార్యాలయాల్లో డ్రైవర్లకు స్క్రీనింగ్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా డ్రైవర్లు మరాఠీ చదవడం, రాయడం వచ్చని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ మరాఠీ భాషలో కనీస ప్రవేశం లేదని తేలితే, సదరు డ్రైవర్ల లైసెన్స్‌లను రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.

కాగా, ఇప్పటికే ఉన్న స్థానిక భాషా నిబంధనలను కఠినంగా అమలు చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు, డ్రైవర్ యూనియన్లు భగ్గుమంటున్నాయి. ఇక మరాఠీ భాషపై గౌరవం ఉండటం మంచిదే కానీ, భాష రాదనే కారణంతో లైసెన్స్‌లు రద్దు చేయడం అమానుషమని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ ఆరోపించారు. ఇది రాజకీయ లబ్ధి కోసం ప్రజల మధ్య విభజన తీసుకురావడమేనని విమర్శించారు. వేలాది మంది వలస కార్మికులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఇలాంటి నిబంధనలు వారి పొట్ట కొట్టడమేనని డ్రైవర్ యూనియన్ నేత శశాంక్ రావు మండిపడ్డారు. శిక్షలు వేయడానికి బదులు భాషా శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు. అయితే, మే 1 గడువు సమీపిస్తున్న తరుణంలో, ముంబై వంటి కాస్మోపాలిటన్ నగరంలో ఈ నిబంధన ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా టెన్షన్ నెలకొంది.

# టీవీకే ఎన్నికల మేనిఫెస్టో విడుదల

## ఉచిత సిలిండర్లు, మహిళలకు ఆర్థిక సాయం సహా విజయ్ 10 కీలక హామీలు



**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధినేత, సినీ నటుడు విజయ్ తమ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. మహిళలు, యువత, రైతులు లక్ష్యంగా సామాజిక భద్రతతో పాటు ఆర్థిక సాధికారతే ధ్యేయంగా ఈ మేనిఫెస్టోను రూపొందించారు. కేవలం ఆదర్శాలకే పరిమితం కాకుండా ఆచరణ సాధ్యమయ్యే పథకాలతో ప్రజల ముందుకు వస్తున్నట్లు విజయ్ స్పష్టం చేశారు.

టీవీకే మేనిఫెస్టోలోని 10 కీలక హామీలు ఇవే..

మహిళలకు ఆర్థిక సాయం: 60 ఏళ్లలోపు ఉన్న మహిళా కుటుంబ పెద్దలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం. పెరుగుతున్న జీవన వ్యయాన్ని తట్టుకునేందుకు ప్రతి కుటుంబానికి ఏడాదికి 6 ఉచిత ఎల్పీజీ సిలిండర్లు. పెళ్లి కానుక (మాంగల్యం పథకం) ఆర్థిక ఇబ్బందుల వల్ల వివాహాలు ఆగిపోకూడదనే ఉద్దేశంతో.. పేద కుటుంబాలకు చెందిన వధువులకు ఒక సవరన్ (8 గ్రాములు) బంగారం, నాణ్యమైన పట్టుచీర అందజేత. ఉచిత రెసిడెన్షియల్ పాఠశాలలు.. గ్రామీణ, పట్టణ విద్యార్థుల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికి అత్యాధునిక వసతులతో కూడిన ఉచిత గురుకుల పాఠశాలల ఏర్పాటు. వడ్డీ లేని విద్యా రుణాలు.. దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం ప్రభుత్వ పూచీకత్తుతో రూ.20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. మాదకద్రవ్యాల రహిత తమిళనాడు.. డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతూ, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తమిళనాడును తీర్చిదిద్దడం. ఆరోగ్య బీమా.. మెరుగైన వైద్యం అందరికీ అందేలా ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల కవరేజీతో భారీ ఆరోగ్య బీమా పథకం. నిరుద్యోగ భృతి.. ఉద్యోగాల వేటలో ఉన్న యువతకు అండగా.. డిగ్రీ పూర్తయిన నిరుద్యోగులకు నెలకు రూ.4,000, డిప్లొమా పూర్తి చేసిన వారికి రూ.2,500 చొప్పున భృతి. 5 లక్షల కొత్త ఉద్యోగాలు.. పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధి వ్యూహాల ద్వారా రాష్ట్రంలోని యువత కోసం 5 లక్షల కొత్త ఉద్యోగాల సృష్టి. 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతుల పంట రుణాల పూర్తి మాఫీ. అలాగే, చెరకు రైతులకు టన్నుకు రూ.4,500 కనీస మద్దతు ధర. సాంప్రదాయ సంక్షేమ పథకాలకు (బంగారం, పట్టు చీరలు), ఆధునిక ఆర్థిక భద్రతా చర్యలను (ఉద్యోగాల సృష్టి, భారీ ఆరోగ్య బీమా) జోడిస్తూ విజయ్ సమతుల్యమైన మేనిఫెస్టోను గురువారం పార్టీ కార్యాలయంలో ప్రకటించారు.

# తెలంగాణ కుల గణన రిపోర్ట్

## 46.25 శాతంతో అగ్రస్థానంలో బీసీలు




**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా అత్యంత పారదర్శకమైన పద్ధతుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. సామాజిక న్యాయం, సమానత్వం సాధించడంలో ఈ నివేదిక ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

97.10 శాతం సర్వే పూర్తి..

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం కోటి 12 లక్షల 36 వేల 849 కుటుంబాలను సందర్శించి, అంటే దాదాపు 97.10 శాతం సర్వేను పూర్తి చేయడం గమనార్హం. సుమారు ఒక లక్షా మూడు వేల మంది ప్రభుత్వ సిబ్బందిని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేసి, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి 'సెల్ఫ్ డిక్లరేషన్' పద్ధతిలో సమాచారాన్ని సేకరించారు. మొత్తం 3 కోట్ల 55 లక్షల 50 వేల 759 మంది జనాభా వివరాలను పకడ్బందీగా క్రోడీకరించారు. తాము సేకరించిన ఈ ప్రామాణికమైన డేటాను కేంద్ర ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకోవాలని, మందబలంతో కాకుండా శాస్త్రీయంగా జనగణన చేపట్టాలని తెలంగాణ సర్కార్ డిమాండ్ చేస్తోంది.

రాష్ట్ర జనాభాలో బీసీలు 56.36 శాతం

ఈ సర్వే ద్వారా వెల్లడైన సామాజిక వర్గాల బలాబలాలను పరిశీలిస్తే.. రాష్ట్రంలో బీసీల జనాభా అత్యధికంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. మొత్తం జనాభాలో బీసీలు 56.36 శాతంగా ఉండగా, ఎస్సీలు 17.42 శాతం, ఎస్టీలు 10.43 శాతం మరియు ఓసీ వర్గాలు 15.79 శాతంగా నమోదయ్యాయి. ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే, సుమారు 4 శాతం మంది ప్రజలు తమకు ఎలాంటి కులం లేదని పేర్కొన్నారు. ఈ గణాంకాలు భవిష్యత్తులో రాష్ట్రంలో రిజర్వేషన్ల ఖరారుకు మరియు సంక్షేమ పథకాల రూపకల్పనకు దిక్సూచిగా మారనున్నాయి.


మాదిగలే టాప్..

కులాల వారీగా వివరాలను చూస్తే.. మాదిగ సామాజిక వర్గం 36.58 లక్షల మందితో (10.3%) రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత షేక్ ముస్లింలు 27.96 లక్షలతో (7.9%), ముదిరాజ్ వర్గం 26.39 లక్షలతో (7.4%) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. అలాగే లంబాడ/బంజారా (6.8%), యాదవ (5.7%), రెడ్డి (4.8%), గౌడ్ (4.6%), మాల (4.1%), మరియు మున్నూరుకాపు (3.9%) సామాజిక వర్గాలు టాప్-10 జాబితాలో ఉన్నాయి. ఈ సమగ్ర సర్వే వివరాలన్నింటినీ సామాన్య ప్రజల అందుబాటు కోసం ఎవర్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఉంచారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం: మంత్రి కీలక వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** దక్షిణ భారతదేశంలో ఓటమి చవిచూస్తున్న బీజేపీ డీలిమిటేషన్ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. అసోంలో చేసిన విధానాలను ఇప్పుడు దక్షిణ భారతదేశంలో పునరావృతం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, బీజేపీకి అనుకూలంగా రాజకీయ పరిస్థితులను మార్చేందుకు కృషి జరుగుతోందన్నారు. గతంలో కూడా డీలిమిటేషన్ ప్రక్రియలు జరిగినప్పటికీ, అప్పట్లో ఇంతటి స్థాయిలో అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తం కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుత విధానంపై పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి లోతుగా అధ్యయనం చేసి సమతుల్యమైన, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించారని తెలిపారు. దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియను సమతుల్యంగా, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఈ నెల 20న కాళేశ్వరంలో సీఎం రేవంత్ పర్యటన.. మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన



**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20న కాళేశ్వర ప్రాజెక్టు పరిధిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించనున్నారు. గతంలో కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీ పియర్లను సీఎం పరిశీలించి, పునరుద్ధరణ పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించనున్నారు. అదేవిధంగా కాళేశ్వరంలోని గోదావరి నది వద్ద జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించనున్నారు.

పర్యటన ముగింపులో ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల భవిష్యత్తుపై ఆయన కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇప్పటికే రంగంలోకి దిగారు. జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు యంత్రాంగంతో కలిసి భద్రత, సభా ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎక్కడా లోపాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

# పార్టీకి పిలిచి కొట్టిన స్నేహితులు.. విశాఖ యువతి మృతి కేసులో కీలక విషయాలు



**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** విశాఖలో యువతి శాంతికుమారి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పార్టీ పేరుతో పిలిచి స్నేహితులు కొట్టడంతోనే ఆమె మనస్థాపం చెందారు. పార్టీ అయిన తర్వాత శాంతి కుమారి తో ముగ్గురు యువకులు, ఇద్దరు అమ్మాయిలు గొడవ పడినట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. పార్టీలో సాయి కిరణ్, లక్ష్మి సౌజన్య, జశ్వంత్ సహా మరో ఇద్దరు ఉన్నట్టు గుర్తించారు. మిత్రులు కొట్టారనే బాధతో శాంతికుమారి ఆత్మహత్య చేసుకుందని విశాఖ ఏసీపీ నరసింహమూర్తి తెలిపారు. మిత్రులతో కలిసి పుట్టినరోజు పార్టీకి శాంతికుమారి హాజరయ్యారని, ఆ తర్వాత మిత్రుల మధ్య గొడవ జరిగిందని చెప్పారు. ఈ క్రమంలో శాంతికుమారిపై మిగతా స్నేహితులు దాడి చేశారని, ఈ బాధతోనే శాంతికుమారి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఈ కేసులో మొత్తం ఐదుగురు యువకులు, ఒక యువతిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని ఏసీపీ నరసింహమూర్తి స్పష్టం చేశారు.

# మహిళా బిల్లులో 'డీలిమిటేషన్' ట్విస్ట్

## 850 సీట్లు.. 272 మంది మహిళా ఎంపీలు!

మొదటి పేజీ తరువాయి

బిల్లుకు మరో రెండు అడ్డంకులు

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పటికీ, అది వెంటనే అమలులోకి వచ్చే అవకాశం లేదు. దీనికి ప్రధానంగా రెండు అడ్డంకులు కూడా ఉన్నాయి. మొదటిది, 2027లో జరగబోయే కొత్త జనగణన పూర్తి కావాల్సి ఉంటుంది. రెండోది, ఆ జనగణన గణాంకాల ఆధారంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చే డీలిమిటేషన్ ప్రక్రియ జరగాలి. ఈ సంక్లిష్ట ప్రక్రియలన్నీ పూర్తి కావాలంటే 2034 సాధారణ ఎన్నికల వరకు సమయం పట్టవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సభలో బలాబలాలు.. 'నెంబర్ గేమ్'

రాజ్యాంగ సవరణ బిల్లు నెగ్గాలంటే సభలో మూడింట రెండు వంతుల (2/3) మెజారిటీ తప్పనిసరి. ప్రస్తుతం లోక్‌సభలో 537 మంది సభ్యుల బలం ఉండగా, బిల్లు ఆమోదానికి 360 ఓట్లు కావాలి. కానీ అధికార ఎన్డీయే బలం 293 మాత్రమే ఉండటంతో విపక్షాల మద్దతు అనివార్యంగా మారింది. అలాగే రాజ్యసభ లోనూ మెజారిటీ మార్క్ 163 కాగా, ఎన్డీయేకు 142 కంటే ఎక్కువ సభ్యుల బలం ఉంది. ఇక్కడ కూడా మరో 21 ఓట్ల మద్దతు ప్రభుత్వం సేకరించాల్సి ఉంటుంది. ఇక జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే, జనాభా నియంత్రణను విజయవంతంగా పాటిస్తున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా ప్రస్తుతమున్న 543 సీట్లలోనే మహిళా కోటాను వెంటనే అమలు చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం ఈ బిల్లు మహిళా సాధికారతకు నిదర్శనమని, ఎవరికీ అన్యాయం జరగకుండా నిష్పక్షపాతంగా ప్రక్రియ సాగుతుందని హామీ ఇస్తోంది.

# పాకిస్థాన్‌ను చేసినట్లు చేశారు

## ఏపీ విభజనపై ఎంపీ తేజస్వీ సూర్య ఫైర్



**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ల బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఆంధ్రప్రదేశ్ విభజన అంశాన్ని ప్రస్తావిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏపీని విడదీసిన తీరు అత్యంత దారుణంగా ఉందని, గతంలో దేశం నుంచి పాకిస్థాన్‌ను ఏ విధంగానైతే అశాస్త్రీయంగా విడదీశారో, ఏపీ పునర్వ్యవస్థీకరణ ను కూడా అదే రీతిలో చేపట్టారని ఆయన మండిపడ్డారు. ఈ విభజన ప్రక్రియలో కనీస ప్రమాణాలు పాటించలేదని ఆయన ధ్వజమెత్తారు. బ్రిటిష్ వారు అనుసరించిన విభజన రాజకీయాల కంటే కాంగ్రెస్ పార్టీ చేసిన ఏపీ విభజన మరీ దారుణంగా ఉందని తేజస్వీ సూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజల మనోభావాలను, భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆనాడు హడావుడిగా రాష్ట్రాన్ని ముక్కలు చేశారని ఆయన విమర్శించారు. పార్లమెంట్ వేదికగా ఆయన చేసిన ఈ పోలిక ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారింది.

# పార్లమెంట్‌లో హై వోల్టేజ్ పాలిటిక్స్

## మమతా పార్టీ తీరుపై రాహుల్ తీవ్ర అభ్యంతరం

మొదటి పేజీ తరువాయి

ఇటువంటి పరిస్థితుల్లో ఈ ప్రత్యేక సమావేశాలకు తమ ఎంపీలు 100 శాతం హాజరు నిర్ధారించడం కష్టం అని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ డిప్యూటీ లీడర్ సాగరికా ఘోష్ ప్రస్తావించగా, టీఎంసీ విజ్ఞప్తిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించినట్లు సమాచారం. ఓటింగ్ సమయంలో ప్రతిపక్ష ఎంపీలు గైర్హాజరు కావడం అంటే పరోక్షంగా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడమేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారని ఇది అస్సలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసినట్లు జాతీయ మీడియాలో కథనాసలు వచ్చాయి. ప్రతిపక్ష పార్టీలన్నీ ఐక్యంగా ఉండి, ఓటింగ్ ద్వారా ఈ బిల్లులను ఓడించాలి అని ఆయన అప్రమత్తం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే టీఎంసీ వైఖరి పట్ల ఇదే సమావేశంలో డీఎంకే నేత టీఆర్ బాలు సైతం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వచ్చే వారం తమిళనాడులోనూ ఎన్నికలు ఉన్నప్పటికీ తమ ఎంపీలందరూ హాజరవుతారని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

కాగా131 రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టడంపై లోక్‌సభలో గురువారం ఓటింగ్ జరిగింది. డీలిమిటేషన్ బిల్లులపై చర్చకు విపక్షాలు డివిజన్ కోరాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా అంగీకరించడంతో ఓటింగ్ నిర్వహించారు. సభలో ఉన్న మొత్తం 333 మంది ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనగా అనుకూలంగా 207 రాగా వ్యతిరేకంగా 126 మంది ఓటు వేశారు. మరో 86 మంది సభకు హాజరే కాలేదు. దీంతో డీలిమిటేషన్ బిల్లులపై సభలో చర్చకు మార్గం సుగమమైంది. దీంతో ఓటింగ్‌కు హాజరు కాని సభ్యులు అధికార పక్షమా? విపక్షమా అనేది తెలాల్సి ఉంది.

# పోలీసులను ఆశ్రయించిన వల్లభనేని వంశీ..ఆ ఛానెళ్లకు లీగల్ నోటీసులు..?



**న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అరెస్ట్ అయిన తర్వాత గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీ చాలా కాలంగా రాజకీయాలకు, మీడియాకు దూరంగా ఉంటున్న వల్లభనేని వంశీ మోహన్ తాజాగా పోలీసు గడప తొక్కారు. తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మచిలీపట్నంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో మాజీ మంత్రి, వైసీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నానితో కలిసి అడిషనల్ ఎస్పీని కలిశారు.

ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా కొన్ని యూట్యూబ్ ఛానళ్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తనపై పథకం ప్రకారం అసత్య ప్రచారాలు చేస్తున్నారని వంశీ ఆరోపించారు. ఒక ప్రైవేట్ విందుకు సంబంధించిన విజువల్స్‌ను తన అనుమతి లేకుండా రహస్యంగా రికార్డ్ చేశారని, వాటిని కావాలని ఎడిట్ చేసి, మార్ఫింగ్ చేసిన ఆడియోతో తప్పుదారి పట్టించే థంబ్‌నెయిల్స్ పెట్టి ప్రసారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అది పూర్తిగా సన్నిహితుల మధ్య జరిగిన ప్రైవేట్ వేడుక అని, దానికి రాజకీయాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు.

తనపై కావాలనే అసత్య వార్తలు ప్రసారం చేసిన సదరు యూట్యూబ్ ఛానెళ్లకు ఇప్పటికే తన తరపు న్యాయవాదుల ద్వారా లీగల్ నోటీసులు పంపినట్లు వంశీ వెల్లడించారు. గత ఏడాది జూలైలో జైలు నుంచి విడుదలైన తర్వాత వంశీ రాజకీయాల్లో అంత క్రియాశీలకంగా లేరు. ఆయన రాజకీయాలకు దూరమవుతున్నారని వార్తలు వస్తున్న తరుణంలో, నేడు పేర్ని నానితో కలిసి ఫిర్యాదు చేయడానికి రావడం వైఎస్సార్సీపీలో చర్చనీయాంశంగా మారింది. వంశీ మళ్ళీ పార్టీలో యాక్టివ్ అవుతారనే సంకేతాలను ఈ పరిణామం ఇస్తోంది.

# ఉద్యోగుల నిరసనలో సకల ఉద్యోగులు పాల్గొనాలి

## ఉద్యోగ గొంతుక వినిపించాలి - టీజీఈ జెఎసి ఖమ్మం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** టీజీఈ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో 17వ తారీకు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జరిగే నిరసన కార్యక్రమాలు గురించి చర్చించుటకు, సన్నాహాక సమావేశం పిఆర్టియు భవనం నందు జేఏసీ కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు, టీఎన్జీవో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్ ఎస్ జైపాల్ అధ్యక్షతన రేపు జరిగే కార్యక్రమం గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులకు రావలసిన దీర్ఘకాలిక బకాయిలైన తెలంగాణ రెండవ పి ఆర్ సి నీ జూన్ రెండు లోపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్లకు విడుదల చేయవలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల పెన్షన్ల హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ని వెంటనే అమలు చేయాలని. సెప్టెంబర్ 2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీముని అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో నిరసన కార్యక్రమం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాలలో, జిల్లాస్థాయిలో కలెక్టర్ కార్యాలయంలో నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు రేపటి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో , టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కొనిదేణ శ్రీనివాస్ రావు, టీజీవో ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, టీఎన్జీవో కోశాధికారి ఓల్లోజు వెంకన్న, కట్ట శేఖర్ అధ్యక్షులు పిఆర్టియు, యుటిఎఫ్,అధ్యక్షులు ఎస్.కె రంజాన్ , కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, పిఆర్పిఏ కన్వీనర్ వై వెంకటేశ్వర్లు (ఎ) ,హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ బి విజయ్ కుమార్, టీజీవో జీవో రాష్ట్ర బాధ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, పి ఆర్ పి ఏ అధ్యక్షులు శ్రీ రామనేని చంద్రశేఖర రావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్కు నాయక్, ట్రెజరర్ ఎం అజ్మత్ బెగ్, డ్రైవర్స్ సంఘం అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి తేజావత్తు వెంగళరావు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్ గోపీచంద్, PGHMS అధ్యక్షులు RS వీరస్వామి, అసోసియేట్ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ టి సుబ్బారావు, టిఆర్టిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధారావత్ రాములు, జిల్లా అధ్యక్షులు మట్టా శ్రీనివాస్, టిఆర్ ఐఎఫ్ జిల్లా కార్యదర్శి లింగారపు వేణు, TAPRPA జిల్లా అధ్యక్షులు రామచందర్, జిల్లా కార్యదర్శి వై రవికుమార్, టీఎస్ టిటిఎఫ్ జిల్లా సెక్రెటరీ బానోతు పాపాలాల్, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంగళరావు, పి ఆర్ పి ఏ కోకోనర్ పి కొండలరావు, టి రాఘవయ్య రిటైర్డ్ లెక్చరర్, టిపిటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వీ శ్యాంసుందర్, పిఆర్టియు ఉపాధ్యక్షులు టి రత్నకుమార్, టిపిటిఎఫ్ కార్యదర్శి ఏ నాగేశ్వరరావు, పిఆర్టియు బాధ్యులు ఎల్ సతీష్. యుటిఎఫ్ బాధ్యులు వి రాంబాబు, పి సురేష్, జిల్లా పంచాయతీ కార్యదర్శులు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ వినోద్, హెచ్ఎంస్ అసోసియేషన్ ఈ వెంకటేశ్వర రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంఘ అధ్యక్షులు సింహాచలం, మేకల గోపాలకృష్ణ. వివిధ సంఘాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# తేజస్వి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** పార్లమెంట్ వేదికగా బీజేపీ సభ్యుడు తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. 15వ లోక్‌సభలో తన పార్లమెంటరీ పార్టీ నేతగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధనకు తొలి ఓటు వేశానని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ ఏర్పాటుతో పోల్చడం నాలుగు కోట్ల ప్రజల మనోభావాలను తీవ్రంగా అవమానించడమేనని ఆయన అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలు, ప్రజల దీక్షలు, దీర్ఘకాల ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ ఏర్పడిందని స్పష్టం చేశారు. కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరిగిన పోరాటంతో ఈ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం పూర్తిగా చట్టబద్ధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, దానిని తక్కువ చేసి చూపించేలా వ్యాఖ్యలు చేయడం తగదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాష్ట్రానికి గౌరవం ఇవ్వాలని, ఇలాంటి వ్యాఖ్యలు దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఉండి స్పందించకపోవడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడే విషయంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# ఉద్యోగుల పోరుబాట

### సమస్య పరిష్కరించక పోతే ఈ నెల 21 నుండి ఉధృతం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** టీఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీ మారం జగదీష్ , శ్రీ ముజీబ్ మరియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు ఈ రోజు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కమీషనర్ డా. అజయ్ కుమార్ గారి తో గత కొన్ని నెలలు తరబడి వాయదా పడుతూ వస్తున్న సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ ల గురించి చర్చించడం జరిగింది. ప్రొవిజనల్ సీనియారిటీ లిస్ట్ ప్రకటించి 4 నెలలు అయినప్పటికీ ఈ రోజు వరకు ఫైల్ ముందుకి వెళ్లకపోగా 2025 వ సంవత్సరం లో ఇదే కార్యాలయం నుండి అడిగి తెప్పించుకున్న వివరాలు మళ్లీ ఈ నెల 8 వ తేదీన అడగడం అందులో నిర్దిష్ట సమయం లొ పంపాలని కోరక పోవడం ఇవన్నీ ఉద్యోగుల్ని ఆందోళన కి గురి చేస్తుందని తెలియజేశారు. సెలవు పై వెళ్లిన అధికారి హుటాహుటిన విధుల లో జాయిన్ అయి ఫైల్ కావాలనే మొదటికి తీసుకొచ్చారని ఉద్యోగులు చర్చించు కుంటున్నారు.ఈ నేపథ్యంలో డా. అజయ్ కుమార్ గారు ఈ నెల 20 వ తేదీ వరకు సమయం ఇవ్వాల్సింది గా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ ఇదే విషయం మీద రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పలు మార్లు ఈ కార్యాలయానికి వచ్చినట్లు గుర్తు చేయడం జరిగింది. ఒక సారి ప్రొవిజనల్ సీనియారిటీ ప్రకటించాక అప్పోయింట్మెంట్ ఆర్డర్స్ అడగడం కావాలనే ఫైల్ తొక్కిపడుతున్నట్లు ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ నెల 20 వరకు వేచి చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో TNGO హైదరాబాద్ సిటి అధ్యక్షులు శ్రీ శ్రీకాంత్, మెడికల్ ఫోరం అధ్యక్షులు శ్రీ కిరణ్, ప్రభాకర్,శివ మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# అనుచరుని అంతిమయాత్రలో భట్టి భావోద్వేగం

### జావీద్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ జావేద్ గారి మృతి పట్ల తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఖమ్మంలో నిర్వహించిన మహ్మద్ జావేద్ గారి అంతిమ యాత్రలో ఉప ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సంప్రదాయం ప్రకారం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని, ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. మహ్మద్ జావేద్ గారి మరణం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా ఖమ్మం నగర రాజకీయాలకు తీరని లోటు అని డిప్యూటీ గారు అన్నారు పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని కష్టకాలంలో కూడా పార్టీ వెంటే ఉండి, క్రమశిక్షణ గల నాయకుడిగా ఆయన ఆదర్శంగా నిలిచారు అని డిప్యూటీ సీఎం గారు అన్నారు. జావేద్ గారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని డిప్యూటీ సీఎం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిత్య కృషీవలుడికి పట్టాభిషేకం



**వనం నాగయ్య, కెరటం న్యూస్:** జె.యన్.టి.యు హైదరాబాద్ పాలకమండలి సభ్యునిగా ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబును నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రెండున్నర దశాబ్దాలుగా డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలను నడుపుతూ వేలాది మంది విద్యార్థులను ఘనాపాటీలుగా తీర్చిదిద్దారు. డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు 1996 నుండి ఖమ్మం కొత్తగూడెం జిల్లాలు కేంద్రంగా ప్రియదర్శిని విద్యా సంస్థలను నడుపుతూ విద్యారంగానికి చేస్తున్న సేవలను గుర్తించి ఇంజనీరింగ్ విద్యా రంగ అభివృద్ధిలో భాగస్వామిని చేస్తూ జె.యన్.టి.యు హైదరాబాద్ పాలకమండలి సభ్యుడిగా నియమించటం అవిభక్త ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యారంగానికి లభించిన గౌరవం. "కృషితో నాస్తి దుర్భిక్షం" తాను నమ్మిన విలువలు, నిరంతర తపన, పట్టుదలకు శ్రమను జోడించి విద్యాసంస్థలను అభివృద్ధి చేసి తరాలను నిర్మించిన డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు జె.యన్.టి.యు పాలకమండలి సభ్యునిగా నియమితులవటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తమ హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ప్రియదర్శిని విద్యాసంస్థల సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్స్, డైరెక్టర్స్ అట్లూరి వెంకటరమణ, శ్రీరామినేని చలపతిరావు ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి గోపాల్, శ్రీ వి.రామారావు, డాక్టర్ నయీం పాషా, హెచ్, ఓడిలు డాక్టర్ యం.వెంకటేశ్వరరావు, ఐ.నరసింహారావు, డి.రమేష్, విజయలక్ష్మి, అనిత, జయమ్మ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తమ హర్షం వ్యక్తం చేశారు.



# వడ్డెబోయిన సారధ్యంలో కుట్టు మిషన్ ల పంపిణి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద అర్హులైన 25వ డివిజన్ మైనార్టీ లబ్ధిదారులైన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక స్వహలంబన కొరకు చేయూతనిచ్చి రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు అభివృద్ధి సంక్షేమం తుమ్మల నాగేశ్వరావు గారికి రెండు కళ్ళు లాంటివి అని దానిలో భాగంగా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరవేస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ గారు నగర కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ నగర కాంగ్రెస్ నాయకులు బండారు. శ్రీనివాస్, అనిశెట్టి. గిరి, జానీ, గోజ. వీరన్న, లబ్ధిదారులు షరీఫా, అలక్షా, మున్వర్ సుల్తానా, షకీరా తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ తేజస్వి వ్యాఖ్యలకు ఎంపీ వద్దిరాజు ఖండన



**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి చెందిన ఎంపీ తేజస్వీ సూర్య పాకిస్తాన్ విభజనతో పోల్చడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రజలు అహింసా మార్గంలో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం యావత్ ప్రపంచానికి తెలిసిందేనని, ఈ వాస్తవాన్ని మర్చిపోయి సూర్య దేశ విభజనతో పోల్చడం దుర్మార్గమన్నారు. దేశ అత్యున్నత చట్టసభలో కనీస అవగాహన లేకుండా మాట్లాడిన ఆయన తెలంగాణ ప్రజలను అవమానించడమే అని, చేసిన వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కర్నాటకకు చెందిన తేజస్వీ సూర్య చేసిన అసందర్భ, అసంబద్ధ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని ఎంపీ వద్దిరాజు కోరారు.

# కాంగ్రెస్ నేత జావీద్ కు కన్నీటి నివాళులు




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** అకాలమరణం చెందిన నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు, పి సి సి మెంబర్ మహ్మద్ జావేద్ అంతిమయాత్రలో భాగంగా సాయంత్రం 05.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సందర్శనార్థం ఉంచినారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహ్మద్ జావేద్ పార్థివ దేహాన్ని సందర్శించి, వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ్మద్ జావేద్ మరణం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా నగర రాజకీయాలకు తీరని లోటని అని అన్నారు. కష్టకాలంలో కూడా పార్టీ వెంటే ఉండి, క్రమశిక్షణ గల నాయకుడిగా ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఖమ్మం లో నిర్వహించిన జావేద్ అంతిమయాత్రలో స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, ముస్లిం మైనారిటీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, రాష్ట్ర ముస్లిం మీ వృత్తి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేధుల్లా కొత్వాల్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, మిక్కిలినేని నరేందర్, ముస్తఫా, పైడిపల్లి కిషోర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# జావీద్ కు శ్రద్ధాంజలి ఘటించిన పలు సంఘాల నాయకులు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జావిద్ భౌతిక కయాన్ని సందర్శించిన పలు సంఘాల నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. బుధవారం రెడ్ హిల్స్ ప్రాంతం లో జావిద్ ఇంటి ఆవరణలో ప్రజల సందర్శనార్థం మహమ్మద్ జావిద్ భౌతిక కాయాన్ని ఉంచారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, జిల్లా ఉపాధ్యక్షురాలు బి. జ్యోతి , గౌరవ సలహాదారులు పుష్ప రజక , జేఏసీ కన్వీనర్ బానోతు బద్రు నాయక్ ,వీరన్న నాయక్, ప్రకాష్ ,యాదవ్ , శివలాల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం , సానుభూతి ప్రకటించారు.

# త్రివేణి లో హెచ్ పి వి వ్యాక్సిన్ అవగాహన సదస్సు - పాల్గొన్న డీఎంహెచ్ఓ



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** త్రివేణి పాఠశాల లో హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ 15 సంవత్సరాల బాలికలందరూ కూడా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకొని గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిరోధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎం హెచ్ ఓ డాక్టర్ రామారావు మాట్లాడుతూ 14 15 సంవత్సరాల వయసులో బాలికలకు రోగనిరోధక శక్తి బలంగా ఉంటుంది ఆ సమయం లో ఈ వ్యాక్సిన్ తీసుకున్నట్లయితే భవిష్యత్తులో ఈ సర్వైకల్ క్యాన్సర్ నివారించవచ్చని, ఈ వ్యాక్సిన్ మూడు డోసులు గా తీసుకోవాలని వైద్యుల పర్యవేక్షణలో పూర్తి కోర్సు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మన ఖమ్మం జిల్లాలో ఎక్కువ మంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకొని మన జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితంగా అందజేస్తారని, ప్రతి ఒక్క బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ బాలికల యొక్క సంరక్షణకై ఈ వ్యాక్సిన్ ని పూర్తి ఉచితంగా అందజేస్తున్నదని,తమ పాఠశాలలో ఇప్పటికే సుమారు 50 మంది బాలికలు ఈ వ్యాక్సిన్ వేయించుకున్నారని ఈ సందర్భంగా డిఎంహెచ్వో రామారావు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ వారిని అభినందించారు. తదనంతరం పాఠశాల యాజమాన్యం డీఎంహెచ్ ఓ రామారావు ను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు ఉద్యోగుల కార్యాచరణ

## నేడు తహసీల్దార్లకు..వినతి పత్రాల అందజేత

## టీజీఈ జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ రాజశేఖర్




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై టీజీఈ జేఏసీ ప్రకటించిన కార్యాచరణలో భాగంగా ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్తంగా మండల తహసీల్దార్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలలో వినతి పత్రాలు అందించడం జరుగుతుందని జేఏసీ చైర్మెన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి సరికాదని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ జాప్యం కారణంగా రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులతో పాటు సర్వీసులో ఉన్న ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మానవతా దృక్పథంతో తమ సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందన్నారు.

# మహ్మద్ జావేద్ పార్థివ దేహానికి నివాళులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ మహ్మద్ జావేద్ గారు అకాల మరణం చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సేవా సంఘం, ఖమ్మం జిల్లా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. జావేద్ గారు క్రమశిక్షణ గల, నిబద్ధత కలిగిన నాయకుడిగా ప్రజలకు విశేష సేవలందించారు. స్నేహశీలి, నిగర్వి స్వభావం కలిగిన వ్యక్తిగా ఆయన అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. ఆయన అకాల మరణం రాజకీయ రంగానికి, సమాజానికి తీరని లోటు. ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు సంఘం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పరమాత్మ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ అపార నష్టాన్ని భరించే ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అస్లాం ఖాన్ (జిల్లా అధ్యక్షులు), సయ్యద్ జిలాని (జిల్లా ప్రధాన కార్యదర్శి), షేక్ యాకూబ్ పాషా (అసోసియేట్ ప్రెసిడెంట్) తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి లో రోడ్డు భద్రత వారోత్సవాలు

## పాల్గొన్న డిపో మేనేజర్



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యతే కాదు ప్రతి సామాన్యుడు యొక్క బాధ్యత అని అలాగే రోడ్డుమీద ప్రయాణించే ప్రతి ఒక్కరు కూడా రవాణా శాఖ వారు సూచించే ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రయాణం చేసినట్లయితే సుఖవంతమైన సురక్షితమైన ప్రయాణం చేయగలుగుతారు అని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపో మేనేజర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఈ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ప్రతిఒక్కరికీ రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం గురించిఅవగాహన కల్పించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహిస్తూ, ర్యాలీలు, పోస్టర్ల ప్రదర్శన, ఇలా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండేలా చేస్తామని, అలాగే ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం సుఖమయం అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి మరియు సామాన్య పౌరునికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం జనవరి 11 నుండి 17 వరకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు అని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా రోడ్డు మీద వేగనియంత్రణ సీట్ బెల్ట్ ధరించడం హెల్మెట్ ధరించడం డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం చేస్తూ ప్రయాణం చేసినట్లయితే రోడ్డు ప్రమాదాల బారి నుండి మనల్ని మనం కాపాడుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, ఓల్డ్ బస్టాండ్ మేనేజర్ సతీష్, న్యూ బస్ స్టేషన్ మేనేజర్ రాంబాబు డిపో కంట్రోలర్ రవీంద్రనాథ్, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులను వీధిన పడేయకండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్





**కుత్బుల్లాపూర్, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన పేరిట ప్రజలకు ఇబ్బంది కలిగించే ఆక్రమణలు తొలగిస్తున్నామనే పేరుతో వీధి వ్యాపారులను తొలగించడం అన్యాయమని వెంటనే అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. గాంధీనగర్ పారిశ్రామిక వాడలో గత 30 సంవత్సరాలుగా రోడ్డు కు 10 ఫీట్ల దూరంలో చిన్న డబ్బాలో వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి పేదవాళ్లను తొలగిస్తామంటే వాళ్ళ జీవితాలను వాళ్ళ కుటుంబాలను రోడ్డున పాలు చేయడమేనని అలాంటి నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని కావున ట్రాఫిక్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించని విధి వ్యాపారులను ఇబ్బంది చేయొద్దని సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్, లోని ఇండస్ట్రియల్ కార్యాలయంలో మేనేజర్ శ్రీవాణి, కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ప్రాంతంలో వీధి వ్యాపారం చేసుకునే వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇచ్చిందని అలాగే లోన్లు కూడా ఇచ్చిందని ఈ విధంగా విధి వ్యాపారులు ప్రభుత్వం చే గుర్తింపబడ్డవాళ్ళు కాబట్టి వారిని తొలగించడం అన్యాయమని వీధి వ్యాపారులకు వర్తించే చట్టాలు అమలు చేసి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారుల దేనని అన్నారు. డబ్బులు చెల్లించి కిరాయిలు తీసుకునే పరిస్థితి లేనందు వల్లే వారు రోడ్డుపై వ్యాపారం చేస్తున్నారని ప్రభుత్వం పైన ఆధారపడకుండా సొంతంగా జీవనోపాధిని కల్పించుకుంటున్నారని అలాంటి వారి పైన మానవతా దృక్పథంతో పనిచేయాలని వారికి అన్యాయం చేయొద్దని, వాళ్ల తరపున పోరాడటానికి సిపిఐ ఎ ఏఐటీయూసీ నాయకత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఇదే విధంగా ఇబ్బంది చేస్తే అప్పటి మేనేజర్ మాధవి, క్షేత్ర పర్యటన చేసి వారు రోడ్డుకు దూరంగానే ఉన్నారని ప్రజలకు గాని ట్రాఫిక్ కు గానీ ఎలాంటి ఇబ్బంది లేదని నిర్ధారించుకొని వారికి ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారని అన్నారు కావున గతంలో ఇచ్చిన హామీ ప్రకారం విధి వ్యాపారులకు ఎలాంటి నష్టం చేకూర్చొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ అనుబంధ విధి వ్యాపారుల సంఘం అధ్యక్షులు జావిద్, కార్యదర్శి యాదగిరి, సంఘం నాయకులు చాంద్, ఖాన్, జుబేర్,ఆదిల్, మహేష్, రవీందర్ సింగ్, శ్రీ పత్, ముస్తఫా, లతోపాటు వీధి వ్యాపారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్లాస్టిక్ నిషేధంతో స్వచ్ఛ సూర్యాపేట గా గుర్తింపు తేవాలి

## -మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది




**సూర్యాపేట, 16 ఏప్రిల్ (కెరటం న్యూస్):** స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణానికి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తెచ్చుకోవాలంటే,ప్రజల భాగస్వామ్యం కీలకమని, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో భాగంగా, గురువారం భాస్కర్ ఇన్ బ్యాంకెట్ హాల్ లో, పట్టణంలోని హోటళ్ళు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్ యజమానులతో, నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా, నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. తిన్న ఆహారం వృథా కాకుండా, హోటల్ యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వ్యర్థాలను వినియోగించి, బయోగ్యాస్ యూనిట్లు ఏర్పాటు, చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణాన్ని, జాతీయ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లాలంటే,ప్రజల భాగస్వామ్యం అత్యవసరమ,ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో, పట్టణ ప్రజలు చురుకుగా పాల్గొని, సూర్యాపేటకు మరొక్కసారి జాతీయ స్థాయిలో గుర్తింపు,తీసుకురావాలని పిలుపునిచ్చారు.ప్రజలు తమ ఇళ్లలో తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని, మురికి కాలువల్లో,చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచించారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా సూర్యాపేటను, తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హనుమంత రెడ్డి మాట్లాడుతూ, 2026లో సూర్యాపేటను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడానికి,ప్రజల సహకారం ఎంతో అవసరమని, సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ మేనేజర్ బుచ్చి బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డీఈ సత్యారావు,టీపీఓ సోమయ్య,జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్,యాదగిరి టెక్నికల్ పర్సన్ రంజిత్ కుమార్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ దిలీప్ పట్టణంలోని ఫంక్షన్ హాల్ రెస్టారెంట్, హోటల్స్ యజనులు తదితరులు

